రెండోరోజూ ఇసుక ట్రాక్టర్ల అడ్డగింత

పదిరలో ఇసుక ట్రాక్టర్లను అడ్డుకుంటున్న గ్రామస్తులు

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 10: ఇతర గ్రామాల ఇసుక ట్రాక్టర్లను అనుమతించేది లేదని పదిర గ్రామస్తులు గురువారం రెండో రోజూ అడ్డుకున్నారు. నారాయణపూర్, రాగట్లపల్లి ట్రాక్టర్ యజమానులు అధికారులిచ్చిన అనుమతి ప్రకారం ఇసుక తీసేందుకు పదిరలోని పెద్దమ్మ ఆలయం వద్దకు చేరుకోగానే పదిర, హరిదాస్‌నగర్ రైతులు, గ్రామస్తులు అడ్డుకున్నారు. ఇతర గ్రామాలకు చెందిన ట్రాక్టర్‌లు రావద్దని ఖరాకండిగా చెప్పారు. ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరుగుతుందని తెలుసుకున్న పోలీసులు అందరినీ శాంతింపజేసి అక్కడ నుంచి పంపించి వేశారు. దీంతో మరోసారి వాగులో నుంచి ఇసుక తీయడం నిలిపివేశారు. అనంతరం పదిర, హరిదాస్‌నగర్ రైతులు తహసీల్దార్ సుజాతతో భేటీ అయ్యారు. తమ గ్రామానికి అధికారిక రీచ్ ఇచ్చినప్పుడు తమ పంటలకు నష్టముందని తెలిసిన అభివృద్ధి కోసం తమ గ్రామస్తులు ఇసుక తీసేందుకు ఒప్పుకున్నారని, కానీ ఇతర గ్రామాల ట్రాక్టర్‌లను ఎట్టిపరిస్థితిలో అనుమతించేది లేదని తెగేసి చెప్పారు. తహసీల్దార్ సుజాత ఎంత నచ్చజెప్పే ప్రయత్నం చేసినా వినకపోయే సరికి ఇసుకకు సంబధించిన సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.

అద్దె గదుల వివరాలు సమగ్రంగా ఉండాలి

వేములవాడ, ఏప్రిల్ 10: అద్దె గదుల నిర్వాహకులు గదులు కేటాయింపు సమయంలో వారి వివరాలు సమగ్రంగా నమోదు చేయాలని వేములవాడ ఏఎస్పీ శేషాద్రినీ రెడ్డి అన్నారు. వేములవాడ పట్టణ పరిధిలోని ఫంక్షన్ హాల్‌లో వేములవాడ పట్టణ పరిధిలో గల అద్దె గదులు, లాడ్జి యజమానులతో ఆమె గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, లాడ్జిలు, అద్దె గదుల్లో అసాంఘిక కార్యాలపాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్‌లు లాడ్జిలలో ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామన్నారు. లాడ్జిలు, అద్దె గదుల్లో బస కోసం వచ్చే వారి వివరాలు సమగ్రంగా ఉండాలని సూచించారు. ఇక్కడ పట్టణ సీఐ వీరప్రసాద్, పోలీసులు, అద్దె గదులు, లాడ్జి నిర్వాహకులున్నారు.

వేములవాడ రూరల్ : నాగయ్యపల్లి వద్ద రోడ్డు పైపడిన చెట్లను తొలగిస్తున్న బ్లూకోల్ట్స్ సిబ్బంది, స్థానికులు

కోనరావుపేట : మంగళ్లపల్లి గ్రామంలో నేలవాలిన మక్క

ఇల్లంతకుంట రూరల్ : అనంతగిరిలో నేలరాసిన వరిధాన్యం

అకాల వర్షం.. తీరని నష్టం

- పంట చేతికందే సమయలో దెబ్బ తీసిన వడగండ్లు
- వందల ఎకరాల్లో దెబ్బతిన్న పంటలు

కోనరావుపేట : రామన్నపేట గ్రామంలో తడిసిన వరిధాన్యం

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 10 (నమస్తే తెలంగాణ)/వేములవాడ రూరల్/కోనరావుపేట/ఇల్లంతకుంట రూరల్/గంభీరావుపేట : అకాల వర్షం జిల్లా అన్నదాతను అతలాకుతలం చేసింది. పంట చేతికందే వేళ తీరని నష్టాన్ని మిగిల్చింది. అప్పు చేసి పంటేసిన కర్షకుని పరిస్థితి దయనీయంగా మారింది. ఆరుగాలం చేసిన కష్టార్జితం నేలపాలైంది. గురువారం తెల్లవారుజామున రెండు గంటలకు పెద్ద ఎత్తున ఈదురుగాలులతో కురిసిన వడగళ్ల వర్షం జిల్లాలోని పలు మండలాలపై ప్రభావం చూపింది. చేతికందిన పంట నేలపాలు కాగా, కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యం కుప్పలు తడిసిముద్దయ్యాయి. సిరిసిల్ల జిల్లా కేంద్రంతోపాటు గంభీరావుపేట, ఇల్లంతకుంట, కోనరావుపేట, వేములవాడరూరల్ మండలాల్లో గంటల పాటు వడగండ్ల వర్షం కురిసింది. ఈదురుగాలులతో వర్షం కురువడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. వేములవాడ రూరల్ మండలం బొల్లారం, హన్మాజీపేట, మల్లారం, నాగయ్యపల్లి, మర్రిపల్లి తదితర గ్రామాల్లో దాదాపు 50శాతం పైగా గొలక వడగండ్లకు రాలిపోయినట్లు రైతులు వెల్లడించారు. పంట నష్టం జరిగిన రైతులను ఆదుకోవాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గొస్కుల రవి డిమాండ్ చేశారు. అలాగే పంట నష్టంపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి కాంగ్రెస్ నాయకులు తీసుకెళ్లగా వ్యవసాయాధికారులతో సర్వే చేయించారు. ఈదురుగాలులకు వేములవాడ-కోరుట్ల రహదారిలో నాగయ్యపల్లి వద్ద చెట్టు రోడ్డుపై పడిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బ్లూకోల్ట్స్ సిబ్బంది చేరుకొని స్థానికుల సహాయంతో చెట్లను తొలగించారు. ఇల్లంతకుంట మండలంలోని అనంతగిరిలో గురువారం తెల్లవారుజామున కురిసిన వడగండ్ల వానకు సుమారు 2వందల ఎకరాల వరకు వరి పంటలకు నష్టం జరిగింది. అలాగే, తిప్పాపూర్, జంగంరెడ్డిపల్లి, వెంకట్రావు పల్లి, దాచారం, సిరికొండ, తెనుగువాండ్ల పల్లి గ్రామాల్లో పంటకు నష్టం జరిగిందని రైతులు చెబుతున్నారు. ఇల్లంతకుంట మండలం అనంతగిరి, వేములవాడ రూరల్ మండలంలోని బొల్లారం, లింగంపల్లిలో వరిపంట దెబ్బతిన్నది. కోనరావుపేట మండలం రామన్నపేట కొనుగోలు కేంద్రంలో వరిధాన్యం తడిసిపోయాయి. రోడ్లపై మురుగు నీరు నిలువగా, గ్రామస్తులే స్వయంగా మురుగు, చెత్తను ట్రాక్టర్ సాయంతో తొలగించారు. మంగళ్లపల్లిలో వెలిశాల చంద్రమౌళి, ఉప్పుల నాగరాజు, వెలిశాల అంజయ్యతోపాటు పలువురు రైతుల మక్క చేను నేలవాలింది. వడగళ్ల వర్షానికి వందల ఎకరాలు దెబ్బతిన్నట్లు అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. గంభీరావుపేట మండలంలోని ఆయా గ్రామాల్లో అకాల వర్షానికి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వరి ధాన్యం తడిసి ముద్దయింది. సముద్రలింగాపూర్, గజసింగవరం, రాజేశ్వర్‌రావు నగర్, గోరంటాల, నాగంపేట గ్రామాల్లో వరి చేను నేలవాలింది.

కామ్రేడ్ సింగిరెడ్డి భూపతి రెడ్డి కూతురు మృతి

- కుటుంబసభ్యులను పరామర్శించిన సెస్ చైర్మన్

సత్తవ్వ(ఫైల్)

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 10 : సాయుధ పోరాట యోధుడు, కామ్రేడ్ దివంగత సింగిరెడ్డి భూపతి రెడ్డి కూతురు సత్తవ్వ బుధవారం తంగళ్లపల్లి మండలం లక్ష్మీపూర్‌లో మృతి చెందారు. ఈ మేరకు గురువారం సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావు సత్తవ్వ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నేతలు మిట్టపల్లి జవహర్‌రెడ్డి, ఆత్మకూరి చంటి యాదవ్, మల్లారెడ్డి, రాంరెడ్డి, నాయిని సాయికృష్ణ, రఘు, స్థానిక నేతలున్నారు. అలాగే, సెస్ లైన్‌మెన్ రాజేశం తల్లి శంకరవ్వ ఇటీవల మృతి చెందగా, గురువారం లైన్‌మన్ రాజేశంను సెస్ చైర్మన్ చిక్కాల రామారావు పరామర్శించారు.

సత్తవ్వ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు

కథల పోటీల్లో ఆవునూరు విద్యార్థిని ప్రతిభ

శృతిక

ముస్తాబాద్, ఏప్రిల్ 10 : మాచిరాజు బాల సాహిత్య పీఠం నిర్వహించిన కథల పోటీల్లో ముస్తాబాద్ మండలం ఆవునూరు ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎలుసాని శృతిక రాసిన 'పట్టుదల ఉంటే ఏదైనా సాధించగలం' అనే కథ ప్రత్యేక బహుమతికి ఎంపికైందని ప్రధానోపాధ్యాయుడు మద్దికుంట లక్ష్మణ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కథల పోటీలకు ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి 541 కథలు రాగా అందులో 35 మంది విద్యార్థులు రాసిన కథలను ఉత్తమ కథలుగా ఎంపిక చేసినట్లు మాచిరాజు బాల సాహిత్య పీఠం నిర్వాహకులు మాచిరాజు కామేశ్వర రావు తెలిపారన్నారు. విద్యార్థినిని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,గ్రామస్తులు అభినందించారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రుద్రంగి, ఏప్రిల్ 10: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో మార్కెట్ యార్డు, సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు, నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం కోసమే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చెర్మన్ చెలుకల తిరుపతి, సివిల్ సప్లై అధికారులు, పీఎసీఎస్ డైరెక్టర్లు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

కలెక్టరేట్, ఏప్రిల్ 10 : ఈ నెల 20 నుంచి నిర్వహించనున్న ఇంటర్, పదో తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఇంటర్ పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రశ్నపత్రాలను, కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇక్కడ జిల్లా విద్యా శాఖ అధికారి జనార్దన్ రావు, జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ ని యంత్రణ అధికారి, పోలీసు, వైద్యారోగ్య, ఎలక్ట్రిసిటీ,రెవెన్యూ, పోస్టల్, ఇంటర్మీడియట్ విద్య,ఆర్టీసీ అధికారులున్నారు.

చట్టంలో మహిళలకు సమాన హక్కులు

వేములవాడ, ఏప్రిల్ 10: చట్టంలో మహిళలకు కూడా సమాన హక్కులు ఉంటాయని వాటన్నిటిని తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని సిరిసిల్ల సివిల్ సీనియర్ న్యాయమూర్తి, సేవా సాధికారిక సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ అన్నారు. గురువారం వేములవాడ పట్టణంలోని సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు హక్కులపై అవగాహన కల్పించారు. మహిళలకు ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైనా, ఇతర సమస్యలు ఉన్నా న్యాయస్థానాన్ని ఆశ్రయించి తమను తాము కాపాడుకునే హక్కులున్నాయని వివరించారు. ఇక్కడ లోక్ అదాలత్ సభ్యుడు చింతోజు భాస్కర్, సేవా సేవా సంస్థ సభ్యుడు కుమార్, న్యాయవాది రమేశ్, ప్రిన్సిపాల్ కే లావణ్య, వైస్ ప్రిన్సిపాల్ సుమలత, అధ్యాపకులు విద్యార్థులున్నారు.

మున్సిపల్ కార్మికుల విధుల బహిష్కరణ

మున్సిపల్ ఎదుట మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ

కలెక్టరేట్, ఏప్రిల్ 10 : పెండింగ్ పీఆర్సీ, పీఎఫ్, జీతాల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం ఉదయం మున్సిపల్ కార్మికులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ, ఐదు నెలల పెండింగ్ పీఆర్సీ వేతనాలు మొత్తం 226 మంది కార్మికులకు దాదాపు రూ.38 లక్షలు కార్మికులకు రావాలన్నారు. ఎన్నిసార్లు అడిగినా ఇవ్వడం లేదుదని ఉదయం విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. కాగా కలెక్టర్‌తో మాట్లాడి నాలుగు రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని కమిషనర్ సమ్మయ్య హామీతో కార్మికులు విధుల్లో చేరారు.

విధులు బహిష్కరించిన అధ్యాపకులు

అగ్రహారంలోని జేఎన్‌టీయూ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు

వేములవాడ రూరల్, ఏప్రిల్ 10: కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు, మహిళా కాంట్రాక్ట్ అధ్యాపకుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ గురువారం వేములవాడ మండలం అగ్రహారం డిగ్రీ కళాశాల ఆవరణలోని జేఎన్‌టీయూలో అధ్యాపకులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. రాష్ట్ర అసోసియేషన్ పిలుపు మేరకు జీవో నంబర్ 21కు వ్యతిరేకంగా శాంతియుత నిరసన చేపట్టడానికి వెళ్లిన రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాలకు చెందిన కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు, మహిళా కాంట్రాక్ట్ అధ్యాపకులపై పోలీసులు ప్రవర్తించిన తీరును ఖండించారు. ఇక్కడ జేఎన్‌టీయూ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు భాస్కర్, రంజిత్ కుమార్, శ్రవణ్‌కుమార్, రవికుమార్, తదితరులున్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ బత్తుల అనిల్ కుమార్, S/o Late ఇసాక్, R/o. చందుర్తి గ్రామం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన గూన ఇల్లు దీని యొక్క H.No. 5-12 మరియు దీని యొక్క ఖాళీస్థలం మొత్తం విస్తీర్ణం: 377.77 చ.గజాలు, చందుర్తి గ్రామం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనభాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినములు లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 10-04-2025 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

నమస్తే తెలంగాణ CLASSIFIED

HOUSE FOR SALE

★కమర్షియల్ బిల్డింగ్ అమ్మబడును, కరీంనగర్ విద్యానగర్ పురి రోడ్ నెం-1 లోని ఆర్యన్ హాస్పిటల్ వెనుక బిల్డింగ్ 4 గుంటలు అమ్మబడును. Cont: ఆర్యన్ హాస్పిటల్ నందు సంప్రదించగలరు.

NTK-337576

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

బార్ అధ్యక్ష ఎన్నిక ఉత్కంఠకు తెర

బార్ కార్యాలయంలో సదానందం, రవిని సన్మానిస్తున్న న్యాయవాదులు

వేములవాడ, ఏప్రిల్ 10: వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్ష స్థానానికి పోటీపడిన గుడిసె సదానందం, గుండ రవికి సమానంగా ఓట్లు రావడంతో అధ్యక్ష స్థానానికి ఉత్కంఠ నెలకొన్న విషయం తెలిసిందే. గురువారం ఇరువురు మధ్య ఎన్నికల అధికారి గోపికృష్ణ, న్యాయవాదులు రాజీ కుదర్చడంతో ఉత్కంఠకు తెరపడింది. ఏడాది ఉండే అధ్యక్ష పదవి కాలాన్ని చెరో ఆరు మాసాలుగా పట్టాల్సిందిగా ఒప్పందం కుదిరింది. దీంతో మొదట ఆరు మాసాలు గుండ రవి అధ్యక్షుడిగా కొనసాగనుండగా, గౌరవాధ్యక్షుడిగా గుడిసె సదానందం వ్యవహరించనున్నారు. తదుపరి ఆరు మాసాలకు సదానందం అధ్యక్షుడిగా కొనసాగితే గౌరవాధ్యక్షుడిగా గుండ రవి కొనసాగించేలా తీర్మానం చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గం బాధ్యతలను స్వీకరించింది. ఇక్కడ సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, పిట్టల మనోహర్, కొడిమ్యాల పురుషోత్తం, కోళ్ల శ్రీనివాస్, నాగుల సంపత్, గడ్డం సత్యనారాయణరెడ్డి ఉన్నారు.

సీరామచంద్రస్వామి ఆలయ బ్రహోత్సవాలు

మల్కపేట శ్రీసీతారామస్వామి ఆలయంలో స్వామివారికి పట్టువస్త్రాలు, ఒడిబియ్యంతో చల్మెడ లక్ష్మీనరసింహారావు, కుటుంబ సభ్యులు

కోనరావుపేట, ఏప్రిల్ 10: మండలంలోని మల్కపేట శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ ప్రథమ వార్షిక బ్రహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. బుధవారం అహోబిలం జీయర్ స్వామి చేతుల మీదుగా శ్రీ సీతారాస్వామివారి కల్యాణం జరిపించారు. స్వామివారికి చల్మెడ లక్ష్మీనరసింహారావు, కుటుంబసభ్యులు పట్టువస్త్రాలు సమర్పించారు. ఇక్కడ ఆలయ వ్యవస్థాపకుడు, మాజీ మంత్రివర్యులు చల్మెడ ఆనందరావు, వారి కుటుంబ సభ్యులైన చల్మెడ వెంకటేశ్వరరావు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ న్యాలకొండ అరుణా రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి రాజు, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, ప్యాక్స్ చైర్మన్ నరసయ్య, సెస్ డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులున్నారు.

మురుగు నీటి పనుల అడ్డగింత

గుడి చెరువులో ఇరిగేషన్ డీఈ ప్రశాంత్, మున్సిపల్ ఏఈ నర్సింహాస్వామితో మాట్లాడుతున్న భూ యజమానులు

వేములవాడ, ఏప్రిల్ 10: రాజన్న గుడి చెరువును ఆనుకొని చేపడుతున్న మురుగు నీటి మళ్లింపు పనులను గురువారం రెండో రోజూ భూ యజమానులు అడ్డుకున్నారు. ఇరిగేషన్ డీఈ ప్రశాంత్ కుమార్, మున్సిపల్ ఏఈ నరసింహా స్వామి అక్కడికి చేరుకొని యజమానులతో మాట్లాడారు. ఎవరికి ఇబ్బంది కలుగకుండా పనులు చేసుకుందామని వారిని సముదాయించినాప్పటికీ వినలేదు. ఎట్టి పరిస్థితులను మా భూముల నుంచి పనులు జరగనివ్వమని యజమానులు తేల్చి చెప్పారు. అధికారికంగా సమాచారమిచ్చి, తగిన పరిహారం ఇచ్చిన తర్వాతే అనుమతిస్తామని వారన్నారు. దీంతో అధికారులు పనులు వాయిదా వేసి వెళ్లారు. ఇక్కడ భూ యజమానులు బృందావన్, రామారావు, ఈర్లపల్లి రాజు, శ్రీనివాస్, నాగరాజు, దుర్గయ్య, లాల నర్సింగం, ఫసియొద్దీన్, బుట్టి వినోద్, నూగూరి ప్రకాశం తదితరులున్నారు.

'సింహగర్జన సమావేశాన్ని బహిష్కరిస్తున్నాం'

వేములవాడ, ఏప్రిల్ 10: కాపుల సింహగర్జన సభను నిర్వహించేందుకు ఈనెల 13న తలపెట్టిన సన్నాహక సమావేశాన్ని బహిష్కరిస్తున్నామని వేములవాడ నియోజకవర్గ కాపు సంఘం నాయకులు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర మున్నూరు కాపు అపెక్స్ కమిటీ చైర్మన్, ప్ర భుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఏకపక్షంగా రాష్ట్రస్థాయి సమావేశాలు నిర్వహించడం సరైనది కాదన్నారు. మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య నిర్వహించే రాష్ట్రస్థాయి సింహగర్జనను తీవ్రం గా ఖండిస్తున్నామని తెలిపారు. సమావేశంలో వేములవాడ పట్టణ సంఘం అధ్యక్షుడు బింగి శ్రీనివా స్, కార్యవర్గ సభ్యులు, తూర్పు సంఘం అధ్యక్షులు కూరగాయల కొమరయ్య, కార్యవర్గ సభ్యులు, తదతరులున్నారు.

తుది జాబితా అంచనాలు సిద్ధం

వేములవాడ, ఏప్రిల్ 10: వేములవాడ పట్టణంలోని ప్రధాన రహదారి విస్తరణ పనులు చేపట్టేందుకు నిర్వాసితుల చివరి తుది జాబితాను సిద్ధం చేసేందుకు అధికారుల బృందం గురువారం దుకాణాలు, నివాసాల అంచనాలు వేసింది. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్, రోడ్లు భవనాల శాఖ, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగం, అటవీశాఖ అధికారులతో 24 మంది అధికారులు నాలుగు బృందాలుగా అంచనాలు వేశాయి. పరిహారం అందించేందుకు తుది జాబితాను సిద్ధం చేయాలన్న అధికారుల ఆదేశాల మేరకు కొలతలు వేసినట్లు తెలిపారు.

కేజ్ కల్చర్ యూనిట్లను పరిశీలించిన కలెక్టర్

కలెక్టరేట్/ సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 10 : జిల్లాలోని మధ్య మానేర్ రిజర్వాయర్ జలాశయ పరిధిలో గల చీరవంచలో ఫిషిన్ ఫార్మ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేజ్ కల్చర్ యూనిట్లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం తనిఖీ చేశారు. మిడ్ మానేర్ రిజర్వాయర్‌లో అధిక లోతు ఉండే అనువైన ప్రదేశాన్ని ఎంపిక చేసుకొని కేజ్ కల్చర్ యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఫిషరీస్ అధికారి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

కళ్లద్దాలు అందజేత

ఇల్లంతకుంట, ఏప్రిల్ 10 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 15 మంది విద్యార్థులకు ఆర్‌బీ హెచ్‌కె (హెల్త్ ప్రోగ్రాం కంటి అంధత్వ నివారణ)లో భాగంగా గురువారం వైద్యాధికారులు కళ్లద్దాలు అందజేశారని ప్రధానోపాధ్యాయురాలు ప్రేమలత తెలిపారు. పాఠశాల ఆవరణలో జీజీహెచ్ సిరిసిల్ల ఆధ్వర్యంలో జరిగిన కంటి పరీక్షల్లో భాగంగా విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి, 15 మందికి డాక్టర్ గౌస్ భాషా, డాక్టర్ ప్రమోద ఆధ్వర్యంలో అద్దాలు అందజేశారని తెలిపారు.

నువ్వు పంట లాభదాయకం

ఇల్లంతకుంట, ఏప్రిల్ 10 : పత్తి తర్వాత నువ్వు పంట వేసుకుంటే రైతులకు లాభసాటిగా ఉంటుందని జిల్లా ఏరువాక కేంద్రం కరీంనగర్ కోఆర్డినేటర్ డాక్టర్ మదన్ మోహన్‌రెడ్డి సూచించారు. గురువారం మండలంలోని పొత్తూరు గ్రామంలో నువ్వు పంటపై రైతులకు అవగాహన కల్పించారు. ఇక్కడ మండల ఏఈవో లలిత, రైతులు న్నారు.

పరామర్శ

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 10: జిల్లా రెడ్డి సంఘం మాజీ అధ్యక్షుడు కూర అంజిరెడ్డిని వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల అంజిరెడ్డి తండ్రి కూర రాజిరెడ్డి మృతి చెందిన విషయం తెలిసిందే. గురువారం అంజిరెడ్డి స్వగ్రామం తంగళ్ల పల్లి మండలం బద్దెనపెల్లిలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, రాజిరెడ్డి మృతిపై ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కొలిపాక నర్సయ్య, ముత్త మహేశ్, వెంకట్ సాయి ఉన్నారు.

19 నుంచి జీపీ ఉద్యోగులు, వర్కర్ల నిరవధిక సమ్మె

సిరిసిల్ల రూరల్: ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 10 : గ్రామ పంచాయతీ ఉద్యోగులు, వర్కర్లు ఈనెల 19 నుంచి నిరవధిక సమ్మెకు దిగబోతున్నారు. ఈ మేరకు తంగళ్లపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణకు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ మండలాధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ట్రెజరీలో నిలిచిన 2024 జులై నుంచి డిసెంబర్ వరకు ఆరు నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ చంద్ర రాజు, పద్మం, రమేశ్, రాములు, తదితరులున్నారు.

వీర్నపల్లి, ఏప్రిల్10: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకులు మల్లారపు అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ నెల 19 తర్వాత నిర్వహించే రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె నోటీసును గురువారం ఇన్‌చార్జి ఎంపీడీవో వహిద్‌కు అందజేశారు. ఇక్కడ సంఘం మండలాధ్యక్షుడు న్యాత నర్సయ్య, వినయ్, నర్సయ్య, రాజు, నగేశ్, శారద ఉన్నారు.

పెంచిన ధరలు ఉపసంహరించుకోవాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి మూషం రమేశ్

జిల్లా కేంద్రంలో గ్యాస్ సిలిండర్‌తో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

కలెక్టరేట్, ఏప్రిల్ 10 : పెంచిన వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్